# జాకెట్టు

## శ్రీ సోమయాజుల ప్రకాశరావు

[రంగారావు యింట్లో]

లలిత: ఏవండోయ్, మిమ్మల్నే. ఇల్లు తెగలబడిపోతున్నా లేవరేం...ఇదిగో, మిమ్మల్నేనండీ...దొంగలు పడ్డారండీ... అబ్బబ్బబ్బా...లేవండీ తొందరగా.

రంగారావు: (గాఢరాగా) ఆ...ఆ... ఏమిటి? దొంగలా?...ఎక్కడ?.. ఏం పోయింది?...

ల: మనింట్లో నేనండీ...నా జాకెట్టు..

రం: జాకెట్టా! ... ఇంకా... వెండి సామానులన్నీ భద్రంగా వున్నాయా? యిల్లంతా గాలించి యింకా యేమైనా పోతూయేమో చూడు. పోలీసుకు కబురు చేస్తాను త్వరగా...

ల: నా జాకెట్టొక్కటే కనిపించంది. మిగతావన్నీ యెక్కడివక్కడే వున్నాయి. నా జాకెట్టుమాత్రం లేదు.

రం: ఏ జాకెట్టు?

ల: అదేనండీ ... సిల్కుది...చారలు చార్ల్డి.

రం: మొన్న పండుగకి కుట్టించుకున్నావు. అదేనా?

ల: ఆ...ఆ... అదే. అదే. పండుగరోజు తొడిగానా. మళ్ళా నిన్న కామమ్మగారింట్లో పేరంటానికి పిలుస్తే, అదే వేసుకెళ్లాను.

రం: ఎక్కడికి పోతుందిలే. ఇంట్లోనే వుంటుంది. ఈ జాకెట్టుకోసం ఎంత గందరగోళం పెట్టావు. మళ్ళీ వెతుకు. నీ జాకెట్టెవరు తీసుకుపోతారులే!

ల: నా జాకెట్టంటే అంత చులకనా మీకు. బట్టలవాడితో రెండుగంటలు బేరమాడి, మూడురూపాయల గుడ్డను రెండుంపావలాకి కొన్నాను. కొన్నప్పటినుంచి అందరికీ దానిమీదే కళ్లాయె. అంతనుంచి జాకెట్టుపోతే, యింకేమైనా వుందా?...

రం. నీ మొహం! వెధవజాకెట్టు యెవడెత్తుకు పోతాడే!

ల: నే నబద్దా లాడుతున్నానా!... యిల్లంతా గాలించాను. కనిపించటం లేదండీ.

రం: అయితే, యెక్కడికిపోయినట్టు?...

ల: అదే నేనూ అడుగుతూంట.

రం: పనిమనిషియేమైనా ఎత్తుకుపోయిందేమో!

ల: దాని దుంపతెగ! నిన్న అది అంట్లు తోమడానికి రానేలేదండి. చచ్చినట్టు, అన్నీ నేనే తోముకున్నా.

రం: మరి, చూడు. నిన్న కామమ్మగారింటినించి యెన్నింటికి తిరిగొచ్చావు?

ల: నాలుగయింది.

రం: ఆతర్వాత మనింటి కెవరైనా వచ్చారా?

ల: ఎవరూ రాందే!...ఆ...ఆగండి... ఆగండి........ జ్ఞాపక మొచ్చింది. ఆవిడొచ్చింది...ఆ...ఊఁ. భలే...... కనిపెట్టేశానండి దొంగని!...

రం: ఎవరూ?

ల: ఆవిడేనండీ.

రం: ఏవిడ?

ల: ఆవిడే! సూర్యనారాయణగారి భార్య, పార్వతమ్మ.

రం: ఛీ, నీ మొహం; ఆవిడకి నీ జాకెట్టుతో యేం పని.

ల: కాదండీ. ఆవిడే దొంగిలిస్తా. నేను జాకెట్టుగుడ్డ కొన్నప్పట్నించి 'చాలా బావుందండి. ఎంతకు కొన్నారండి. నేనెన్నాళ్ళనుంచో యిలాటి గుడ్డ తెచ్చిపెట్టమని మా వారితో పోరు పెడుతున్నా ఆయన చెవిని వేసుకోరుగదా,' అంటూ వుండేది. ఎందుకో అనుకున్నాను. నిన్న పేరంటానికి వెళ్లానా! అక్కడా యిదే పాట. తనకూ్కడా కొనిపెట్టమని చెవిలో జోరీగలాగ ఒకటే గోల...యీ కాలంలో యెవర్నీ నమ్మకూడదు సుమండీ

రం: ఏడ్చినట్టే వుంది, నీ వేదాంతం. సాతేటీన్ రూపాయ జాకెట్టుకోసం ఆవిడ దొంగతనం చేస్తుందా? అదిగాక నీ జాకెట్టు ఆవిడకేం సరిపోతుంది?

ల: మీకు తెలియదు, మీ రూరుకోండి. నే వాళ్లింటికి వెళ్లి కనుక్కొస్తాను.

రం: అలాంటి పిచ్చిపనులు చేయకు. ఆవిడ యేమనుకుంటుంది? 'దొంగతనమంటగడతావా' అని చెప్పుచ్చుకుంటుంది. పరువూ, మర్యాదా వుంటుందా?

ల: నా కొమ్మాత్రం బుద్ధిలేదుటండీ. ఎలా కనిపెట్టాలో అలా కనిపెట్టి, దొంగను పట్టనుటండీ

రం: అబ్బబ్బబ్బా... చెబితే వినవు. పోతే పోనీ. కావలిస్తే మరో గుడ్డ కొనుక్కో. ఆ పోయిన జాకెట్టుకోసం యింత రాద్ధాంత సిద్ధాంతాలు దేనికి?

ల: యిలా చెప్పిచెప్పి నెలకు నాలుగు వందలు సంపాదించినా నాలుగురాళ్లు నిలువవేయలేక పోతున్నాం. మీ రూరుకుందురూ! నే నిట్టే తిరిగిరానూ, జాకెట్టుతో సహా...కాస్త యీలోగా పొయ్యి రాజేసి బియ్యం కడిగి పెట్టండి...తలుపేసుకోండి (నిష్క్రమిస్తుంది.)

రం: రామ! రామ! ఆదివారం వచ్చింది


వెలువడింది! త్వరపడుడు!!

**జయభారత్ 'జన్మదిన సంచిక'** వెల రు. 1/-

త్రివర్ణ ముఖచిత్రంతో, ఆంధ్రదేశమందు పేర్వడసిన విద్వాంసుల రచనలతో, మనోరంజకమగు కథానికలతో, హృదయంగమగు రేడియో నాటికలతో, హృదయము నుల్లూతలూగించు బిరుసు సినిమా విమర్శనలతో, సర్వాంగ సుందరమగు సినిమాతారల ఫోటోలతో, మరియు వారివారి జీవితవిశేషములతో, ఏకవర్ణ, ద్వివర్ణ చిత్రములతో, వెయ్యేల యన్ని ఆకర్షణలతో ప్రకటితమయినది. మీ కాపీని మీ ఏజంటువద్ద గ్రహింపుడు.

ఇతర వివరములకు: మేనేజరు

జయభారత్, జాంబాగ్, ★ హైద్రాబాదు - ద - 1.

కదా పోయిగా రెస్టు తీసుకుందా మనుకుంటే వీలులేదుకదా! ఈ ఆడవాళ్ళ బుర్రలో ఒక బుద్ధి పుట్టకూడదు... పుట్టిందా...

* * *

[పార్వతమ్మగారి యిల్లు]

లలిత: (తలుపు తడుతూ) పార్వతమ్మగారూ...పార్వతమ్మగారూ.

పార్వతమ్మ: (తలుపు తెరచి) ఎవరూ! ...రండి, రండి లలితమ్మగారా...యిదేం యింత పొద్దున్నే బయలుదేరారు?...ఏం పనిమీద?...

ల: ఆ...యేం లేదు...మిమ్మల్ని చూచి పోదామని.

పా: రండి, లోపలికి.

ల: మీవారింట్లో లేరా?

పా: లేరు. ఇప్పుడే బజారుకెళ్లారు. ఏమైనా పనుందా?...అదేమిటి! అలా ఎగాదిగా చూస్తున్నారు?

ల: (తొట్రుపాటుతో) అబ్బే! యేం లేదు. ఇల్లంతా కొత్తగా సర్దినట్టుంటేను.

పా: ఎప్పటిలాగే వుంది. కొత్త యేమీ లేదే...కూర్చోండి, కాఫీ కలుపుకు వస్తాను.

ల: ఆ యెందుకులెండి శ్రమ. యింటికెళ్ళాలి. మావారు కాచుకుంటారు.

పా: ఫరవాలేదు లెండి. యివేళ ఆఫీసు లేదుగా!...యిప్పుడే వస్తాను...(వంటింట్లోకి వెళుతుంది).

[లలిత కోట్ స్టాండుకు తగిలించిన బట్టలను పరీక్షిస్తోఉండగా పార్వతమ్మ కాఫీకప్పుతో ప్రవేశిస్తుంది.]

పా: కాఫీ పుచ్చుకోండి...ఏమిటి చూస్తున్నారు.

ల: (తడబడుతూ) అహా...యేం లేదు.. ఆ వంకీకి తగిలించిన...చీర...బోర్డరు ... బాగుంటే...ఏమిటా అని.

పా: అదా? మా నాన్నగారు సంక్రాంతికి స్పెషల్‌గా నేయించి పంపారు. బావుందా?...

ల: భేషుగ్గా వుంది...

పా: కాఫీ చల్లారిపోతోంది, పుచ్చుకోండి.

ల: దానికేం లెండి. (కాఫీ తాగి) మీ దొడ్లో పూలమొక్కలు యెలా వున్నాయి? అవి చూచిపోదామనే వచ్చాను.

పా: అయ్యో! మీరు చూడాలనుకున్నప్పుడే యేదో ఆటంకం కలుగుతోంది... దొడ్డంతా గలీజాగా వుంది. అడుగు పెట్టడానికి అసహ్యం వేస్తోంది. రేపు సాయంత్రం రండి చూద్దురు గాని.

ల: ఫరవాలేదు లెండి. వెళ్లొస్తాను... సెలవు... (నిష్క్రమణ)

[రంగారావు యిల్లు]

రం: లలితా, జాకెట్టు దొరికిందా?

ల: దొరికినట్టే. దొంగలు యెంతకేనా తెగించినవాళ్లండి! యెత్తుకుపై యెత్తు!! ఏంత నేర్పు! ఎంత నేర్పు!! దాని తస్సాదియ్యా! యీ కాలంలో యెవర్నీ నమ్మడానికి వీల్లేదు.

రం: ఇంతకూ నీ జాకెట్టుందా, లేదా?

ల: వినండి. పార్వతమ్మ కాఫీ కలిపిస్తానని లోపలికెళ్లింది. వంకీకి తగిలించిన బట్టలన్నీ చూశాను. జాకెట్టు కనిపించలేదు. దొడ్లో యేమన్నా ఆరవేసి వుంటుందేమోనని 'మీ దొడ్లో పూలమొక్కలు చూడాలండీ' అన్నా. దొంగబుద్ధిగా మరి! యెక్కడ తన దొంగతనం బయటపడిపోతుందోనని 'గలీజాగా వుంది. యివాళ మావారు చక్కజేస్తారు. రేపు సాయంకాలం రండి' అన్నది...ఇంకా సందేహమెందుకండీ. తప్పకుండా అదితే తీసింది. స్నేహితుల మనటమే కాని వాళ్లే మోసపుచ్చేదంతాను!

రం: నీ మొహం! అంత అనుమానం వుండకూడదు మనిషికి.

ల: అవునవును.....అలా అని. యింత నిర్ధారణగా తెలుస్తూవుంటే యింకా అనుమానమేమిటి, నా శ్రాద్ధం!


## ఏజంట్లు కావలెను

మా లక్కీ ప్రైజు టిక్కెట్లు అమ్ముటకు మంచి కమీషనుపై ప్రతిపూర ఏజంట్లు కావలెను. వివరములకు:

**నవభారత్ లక్కీ ప్రైజ్**

ఆమదాలవలస. P. O. శ్రీకాకుళం జి. ల్లా

## శతమూలికాదిలేహ్యము

లోహాభ్రకసింధూరముతో సహా సేవించిన సమస్తసుఖవ్యాధులు, ఎఱుపు తెలుపు మచ్చలు, బగ్గలు నపుంసకత్వము నివారించి వీర్యవృద్ధి, బలము, నరముల పటుత్వము కలుగజేయును స్త్రీలబుతుశూలలు, కుసుమరోగములు, నష్టసంతానము నివారించి మంచిసంతానము కలుగజేయును. 40 దినములకు మందు రు 18.

**శ్రీ భుజంగరాడ్వైద్యశాల**

తాళ్ళరేవు, తూర్పు గోదావరి జిల్లా.

మా ఉగాదికానుక! అతిసులభము! గెల్వండి!!

## గెల్వండి రూ 1,500 లు

ముగింపు తేది 3-4-52 పోటీ నెం. 1. ఫలితములు 9_4_52.

కూపను 1 కి రుసుము 8 అణాలు 12 కూపన్లు 5 రూ॥ మాత్రమే.

**No. 1**

1. —కము
2. —నకము
3. నా—ము
4. —భము

**ఆధారములు:** (1) ఒక అందమైన పక్షి (2) దీనిని చూడని వారుండరు (3) దీనిని కోరనివారుండరు (4) మా కాంపిటీషను వలన ఇది చేకూరును.

**జవాబులు:** (1) శుకము, పికము, (2) శునకము, కనకము, (3) నారము, నాణెము, నాదము (4) అభము, శుభము, లాభము,

**నిబంధనలు:** ఒక్కొక్క ఖాళీస్థలము ఒక్కొక్క అక్షరముతో మాత్రమే నింపవలెను. ఎన్ని కూపన్లయినను తెల్ల కాగితములపై వ్రాసిపంపవచ్చును. ఎంట్రీ రుసుము మనియార్డరుద్వారా పంపవచ్చును. ఫలితములు వలయువారు 2 అణాలు మనియార్డరుతో బాటు పంపవలెను. గుంటూరులోని వారు నేరుగా సంప్రదించవచ్చును. మా పోటీల విషయమున మేనేజరు తుదితీర్పు న్యాయమైనది. మనియార్డరు రశీదును తప్పక కూపన్లతో పంపవలెను. M. O. లు కూపన్లు దిగువ ఎడ్రసుకు పంపవలెను. అన్నిచోట్ల కలెక్టర్లు కావలెను. కలెక్టర్లకు రిజిస్ట్రేషను కొరకు 1 రూపాయి పంపవలెను. వివరములకు:

**D. V. N. కాంపిటీషన్, బ్రాడీపేట, గుంటూరు.**

రం: పోనిద్దూ. వేరే జాకెట్టుగుడ్డ కొని పెడ్తాలే.

ల: (కొంచెం ఆలోచించి) ఏమండీ. ఇంకోమాటు సూర్యనారాయణగారింటికి వెళ్లి రారాదుటండీ?

రం: నువ్వు వెళ్లొచ్చావుగా? యిక నే నెందుకూ?

ల: నా మాట ఎప్పుడు విన్నారు గనక, యివ్వాళ వింటా రనుకోడానికి. (యేడుపు ప్రారంభిస్తుంది)

రం: ఎందుకే నిండింట్లో యిప్పుడు యేడవడం?......

ల: (వెక్కి, వెక్కి యేడుస్తూ) నా మాటే పట్టించుకోరుకదా?

రం: వెళ్లి, యేం చేయమంటావు?

ల: నాలుగు మూలలా చూసి, దొడ్లో కూడా చూసిరండి.

రం: నీ పట్టే పట్టు. భల్లూకపు పట్టు!... సరే వెళ్తున్నా... (నిష్క్రమణ)

ల: (తనలో) పార్వతమ్మ యీ మాటు యెలా తప్పించుకుంటుందో చూస్తాగా?

ల: కనిపించిందిటండీ!

రం: ఆ...కనిపించింది. నే చెబితే విన్నావూ! ఆవిడ తీసుక వెడితేగా కనిపించడానికి.

ల: ఏం జరిగింది?......

రం: సూర్యనారాయణగా రింట్లో వున్నారా? అని అడిగాను. 'దొడ్లో వున్నారండి, పిలుస్తానుండండి' అన్నది పార్వతమ్మ. 'వద్దు, నేనే అక్కడికి వెళ్తా'నని దొడ్లోకి వెళ్లాను. బట్టలూ లేవు యేమీ లేవు. అంతా గలీజుగా వుంది. ఆయన బాగుచేస్తున్నాడు.

ల: పార్వతమ్మ ఆవులిస్తే పేగులు లెక్క పెట్టేరకం. నే వెళ్లినప్పుడే పసిగట్టింది. ఈపాటికి దొడ్లో ఆరవేసిన జాకెట్టు తీసి పెట్టిలో పెట్టి తాళం వేసివుంటుంది.

రం: ఏమైనా కొని యిక మళ్లీ ఆ గొడవ యెత్తకు. అయిందేదో అయింది...

వెలువడింది!! నందన సంవత్సరంలో
మీ అదృష్టము
మాసవారీఫలితాలు ప్రచురించబడిన గ్రంథం. ప్రొఫెసర్ జి. ఎస్. రావు బి. ఎస్‌సి గారిచే రచించబడినది.
వెల 4 అణాలు మాత్రమే.
మీ రాశిని తెలియజేస్తూ 4 అణాల తపాలబిళ్లలను పంపినచో ఒక ప్రతిని పంపగలము. ప్రతిచోటా ఏజెంట్లు కావలెను. వివరాలకు నేడే వ్రాయండి.
LEO NEWS HOUSE
313, Triplicane High Road,
Triplicane, * * Madras. 5

నాకింత అన్నం పడేద్దూ. పడుకుంటాను.

ల: ఒకరోజు ఆలస్యమయితే అంత చిరాకేమిటండీ...జాకెట్టంతు తెలియలేదింకాను.

రం: చాకలివాడికి వేశావేమోనే!

ల: అవునండోయ్! ........ఎంతైనా మొగాళ్ల బుర్ర ఘట్టి బుర్రే.......కొత్త వాడింటికి వెళ్లి చూద్దురూ. ఈ మాటు నాలుగైదు జాకెట్లు పడ్డాయి...వాటిలో యిది వుందో లేదో! మీరు వెళ్ళివచ్చే లోపుగా వంట రెడీ!

రం: బట్టలు తెచ్చినప్పుడు చూసుకోవచ్చులే. వుంటే వాడే తెస్తాడు.

ల: కాదండీ ... కొత్త వెళ్ళిరండి... మీకు పుణ్యముంటుంది. అది యెక్కడ వుందో తెలిసేదాకా నాకు నిద్రపట్టదు

రం: నీకు నిద్రపడుతుందో లేదో కాని అది కనిపించేదాకా నన్ను నిద్రపోనివ్వవులా వుంది. నిన్ను పెళ్లిచేసుకున్న పుణ్యానికి తప్పుతుందా...

* * *

ల: దొరికిందా?

రం: లేదు. చాకిరేవంతా గాలించి, చాకలివాడ్ని పట్టేటప్పటికి నా తాతలు దిగొచ్చారు. ఇంతా చేస్తే ఆ జాకెట్టు లేదు.

ల: ఇంకా సందేహ మెందుకు- పార్వతమ్మే తీసుకుంది. ఎప్పుడో ఓరోజు తొడుక్కోకపోతుందా...దొంగను నేను కనిపెట్టకపోతానా?

* * *

పార్వతమ్మ: (తలుపు తడుతూ) లలితమ్మగారూ...

ల: ఆ...వస్తున్నా. ఎవరూ...పార్వతమ్మగారా...రండి, రండి...మిట్ట మధ్యాహ్నం యిలా వచ్చారు?

పా: ఏం లేదు. పిల్లి పెరుగిన్నె కాస్తా దొర్లించింది. కమ్మటి పెరుగంతా వృథా. అందరూ భోజనాలకు కూర్చున్నారు. కొత్త పెరుగుంటే పట్టుకుపోదామని...

ల: దానికేంలెండి. ఇస్తానుండండి... (పెరుగు యివ్వగా పార్వతమ్మ నిష్క్రమణ).

* * *

[రంగారావు భోంచేసి పడుకుందామని మంచంమీది దుప్పటిని దులపగా జాకెట్టు క్రిందపడుతుంది.]

రం: ఏమేవ్...నీ జాకెట్టు యిదిగో నే!...

ల: (ఎంగిలిచేత్తో పరుగునవచ్చి) ఏదీ! యెక్కడుంది?...


రం: పడుకుందామని దుప్పటి దులిపితే క్రిందపడింది. ఇక్కడే పెట్టుకుని వూరివాళ్లమీద లేనిపోని నేరాలు మోపావు. పాపమన్నా మూటావు.

ల: అనుకుంటూనే వున్నాను... యిందాక, మీరు స్నానంచేస్తుంటే పార్వతమ్మ పెరుగు కావాలంటూ వచ్చింది. ఆ సాకుపెట్టి, దొంగతనం తెలిసిపోతుందేమోనని, జాకెట్టు తెచ్చి పడేసివుంటుంది. ఈ కాలంలో యెవర్నీ నమ్మకూడదండీ...

రం: నీ మొహం! నీ అనుమానాలూ నువ్వూనూ...ఇంకేనా నన్ను పడుకోనీ నిశ్చింతగా! ★

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి.

కొత్త సైకిళ్లు



టోకు ధరలకు సైకిళ్లను వాయిదాల పద్ధతిమీద కొనండి. సరికొత్త సరుకులు విదేశీపు ప్యాకింగు 1952 మార్చి 31 లోగా మీ ఆర్డరు యిచ్చి అపూర్వమైన ఈఅవకాశమునువినియోగించుకొనండి. సైకిళ్లు కావలసినవారు ఈ అవకాశమును పోగొట్టుకొనగూడదు.

ముందట 25% చెల్లించి మిగతా సొమ్ము ప్రతినెల అయిదు సమాన వాయిదాలలో చెల్లించవలెను.

| | | |
|---|---|---|
| హింద్ సైకిల్ | ... | రు. 155/- |
| ఇంగ్లిష్ | ... | రు. 185/- |
| ఫిలిప్స్ | ... | రు. 280/- |
| హెర్క్యులెస్ | ... | రు. 285/- |
| బి. ఎస్. ఏ. | ... | రు. 250/- |
| రాలీ | ... | రు. 265/- |

వెంటనే మీకు కావలసిన సైకిలుకు ఆర్డరుపంపండి. మీపూర్తిఅడ్రెసు, దగ్గర రైల్వే స్టేషను వ్రాయండి. కొత్త డన్‌లప్ టైర్లు ట్యూబులతో కొత్త సరుకులకు గ్యారంటీ యివ్వబడును. షరతుల ప్రకారం డెలివరీ చేయబడును.

MIDLAND
TRADING Co.Ltd.
P. Box 16605, Calcutta 4.